
ప్రజాశక్తి

బుధవారం 10 సెప్టెంబర్ 2025

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ఇసుక రవాణాపై సూచనలు

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :ఇసుక, మట్టి, డెబ్రిస్ తదితర సామగ్రిని తరలించే లారీలు, ట్రిప్పర్లు, ట్రాక్టర్లు, ఎద్దుల బండ్ల నిర్వాహకులు తగిన జాగ్రత్త పాటిస్తూ ఆయా సామగ్రిని తరలించాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. పొట్టేపాలెం రీచ్ నుంచి నగరంలోకి ఇసుకను రవాణా చేస్తున్న ఎడ్లబండ్ల యజమానులతో కమిషనర్ మంగళవారం మాట్లాడారు. రవాణా సమయంలో ఇసుక రోడ్లపై పడకుండా బండికి నలువైపులా చెక్కలను, ఇసుక పైన పట్టాను కప్పుకోవాలని సూచించారు. ఇసుక, ఇతర సామాగ్రి రవాణా సమయంలో నిర్దేశించిన ప్రమాణాలను పాటిం చకుంటే జరిమానాలు విధిస్తామని కమిషనర్ వారిని హెచ్చరించి నోటీసులు అందజేశారు. నగరపాలక సంస్థ అధికారులు, స్థానిక 3 టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం కమిషనర్ 17వ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో



ప్రభుత్వ 'క్రీడా' నిర్లక్ష్యం..!


- కీడాకారుల చందాలతో వసతులు
- 26 మంది ఉద్యోగులకు జీతాలు లేవు
- తుప్పుపట్టిపోతోన్న క్రీడా పరికరాలు
- ప్రభుత్వం మాటలు ఘనం...ఆచరణ శూన్యం

క్రీడలు మానసిక ప్రశాం తత...శారీరక ధృడత్వం.. క్రీడారులకు ఉద్యోగ అవకాశాలు, ఇలా ఎన్నో ప్రయోజనాలున్నాయి.. ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన నగరంలోని ఎసి సుబ్బారెడ్డి స్టేడియం ఇప్పుడు నిర్లక్ష్యానికి గురౌతోంది.. క్రీడలకు ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదు...క్రీడా పరికరాలు చెడిపోతే మళ్లీ మరమత్తులకు ఒక్క పైసా లేదు.. దీంతో క్రీడాకారులు చందాలు వేసుకొని, చిన్న చిన్న పనులు చేయిం చుకుంటున్నారు... ఇక్కడ పనిచేస్తున్న 26 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు నెలల తరబడి జీతాలు రావడం లేదు.. అప్పులు చేసి కొందరు, విధులకు దూరంగా మరికొందరు ఉన్నారు.. క్రీడలకు పెద్దపీట వేస్తామని గొప్పలు చెప్పే ప్రభుత్వం ఆచరణలో గడపదాటడడం లేదు... మంత్రులున్నా తమ నియోజకవర్గాల్లో సిఎస్ఆర్ ఫండ్ ఖర్చు చేసుకుంటున్నారు తప్ప, అందరికీ ఉపయోగపడే ఎసి స్టేడియాన్ని గాలికొదిలేశారనే విమ ర్శలు ఉన్నాయి.

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లా క్రీడాకారులకు పెట్టింది పేరు. క్రికెట్, హాకీ, షటిల్, వాలీబాల్, ఒక్కటేమిమిటి అన్ని గేమ్స్, సోర్ట్సకు ఎంతో ప్రసిద్ధి. నెల్లూరు నగరం నడిబొడ్డున విశాలమైన మైదానంలో ఉన్న ఎసి సుబ్బారెడ్డి క్రీడామైదానం ఒక వెలుగు వెలిగింది. ఎందరో క్రీడాకరులను తయారు చేసింది. అన్ని రకాల క్రీడా సదుపాయాలు కలింగించేవారు. ఉదయం 5 గంటలకే నరగం నలుమూలల నుంచి వాకర్స్ పెద్ద ఎత్తున వచ్చి వాకింగ్, రన్నింగ్ చేసుకుంటారు. స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో క్రీడాకారులకు శిక్షణా తరగతులు జరిగేవి. ఇండోసేర్ స్టేడియం, స్విమ్మింగ్‌పూల్, వాలీబాల్ కోర్టు, ఖోఖో కోర్టు, బిమ్, క్రికెట్ ప్రాక్టిస్ సెంటర్, రన్నింగ్ ట్రాక్ వంటివి ఉన్నాయి. ఇక్కడ ఏ పరికరం పాడైపోయినా మళ్లీ మరమత్తులు చేసుకోవడానికి ఒక్క రూపాయి కనిపించడం లేదు. 2007 డిసెంబర్ 24 అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రూ 9 కోట్ల వ్యవహంతో ఇండోర్ స్టేడియం ప్రారంభించారు. కొంత కాలం బాగా జరిగింది. ఇక్కడ పది షటిల్ కోర్టులు ఏర్పాటు చేశారు. రెండు పాడైపోయినా మరమత్తులకు నోచుకోవడం లేదు. ఇక్కడే జిమ్ చేసు కునేందకు ఏర్పాటు చేసిన పరికరాలు మెయింటెన్స్ లేక తుప్పుపడిపోతున్నాయి. స్విమింగ్ పూల్ నిర్వాహణ అంతంత మాత్రమే.

ఇక్కడ ఉన్న జిమ్‌లో ట్రైనర్స్ కనిపించడం లేదు. ఇండోస్టేడియం పరిస్థితి చూసిన కొందరు క్రీడా కారులు చందాలు వేసుకొని మరమత్తులు చేయించుకుంటున్నారు. లైటింగ్ , ఇతర వసతులు కల్పించుకుంటున్నారు. మిగిలిన క్రీడా ప్రాంగణాలను గాలికొదిలేశారు. ఇక్కడ అధికారులకు ప్రశ్నిస్తే ఒక్క రూపాయి నిధులు రావడం లేదు. ఖర్చులు తప్ప, ఆదాయం లేదు అంటూ జవాబు ఇస్తున్నారు.. క్రీడాకారులు మాత్రం ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



కనీస వసతులు లేని ఇండోర్ స్టేడియం

ఒకప్పుడు క్రీడలకు స్వర్ణయుగం..!

2006-08 సమయంలో ఈ స్టేడియంలో క్రీడలకు స్వర్ణయుగంగా చెప్పవచ్చు. జిల్లా ఒలంపిక్స్ అసోషియేషన్ నాయకత్వంలో ఉన్న ఆనం రామనారాయణరెడ్డి, ఆనం వివేకానందరెడ్డి కొంత శ్రద్ధపెట్టారు. ఆ కాలంలో జిల్లా కలెక్టర్‌గా ఉన్న ముద్దాడ రవిచంద్ర క్రీడాభిమానిగా పెద్ద ఎత్తున నిధులు కేటాయించారు. అదే సమయంలో జాతీయ అండర్ -19 షటిల్ పోటీలు, జాతీయ హకీ క్రీడలు, బాల్‌బ్యాట్మింటన్, జాతీయ వాలీబాల్ పోటీలు, ఎంతో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ నిధులతోపాటు, పరిశ్రమలు, ప్రోత్సహంతో క్రీడలు ఒక వెలుగు వెలిగాయి. అప్పటి కలెక్టర్ రవిచంద్ర ఇండోర్ స్టేడియం, వాలీబాల్ కోర్టు, స్విమింగ్ పూల్, జిమ్, కోకో కోర్టు, నిర్మాణనికి నిధులు ఇచ్చారు. ఎక్కడ ఏ జిల్లా సమస్య వచ్చిన ఆశాఖ అధికారులకు వెంటనే నిధులు సమకూర్చే పరిస్థితులు ఉండేవి. ఇప్పుడు ఆ పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దీంతో ఎసి స్టేడియం నిరాదరణకు గురైయింది. నెల్లూరు నగరంలో కోట్ల రూపాయాలు సిఎస్ఆర్ ఫండ్‌తో అబివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో కొంతైనా ఎసి స్టేడియంకు కేటాయించాలని కీడాకారులు కోరుతున్నారు. ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



ఇండోర్ స్టేడియంలో తుప్పుపట్టిపోతోన్న క్రీడాపరికరాలు

ఉద్యోగులకు జీతాలు లేవు...!

ఎసి స్టేడియంలో అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని 26 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను నియమించుకున్నారు. వీరికి నెలకి రూ 18 వేల నుంచి 23 వేల వరకు జీతం వస్తుంది. ప్రభుత్వం రిజిష్టర్ కాలేదనే సాకుతో కొన్ని నెలలకు ఇక్కడ పనిచేసే ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదు. కొందరు వచ్చి విధులు నిర్వహిస్తుండగా, మరికొందరు వచ్చి వెళ్తున్నారు. నెలల తరబడి జీతాలు రాకపోవడంతో అప్పులు చేసి, వడ్డీలకు తెచ్చుకొని జీవిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధఃకారంలోకి వచ్చాక అనేక మంది ప్రజా ప్రతినిధులను కలిసినా ఇదిగో అదిగో అంటూ కాలం గడుపుతున్నారు. ఒక వైపు క్రీడాభివృద్ధి నిధులు ఇవ్వకపోవడం, మరో వైపు క్రీడాకారులకు జీతాలు రాకపోవడంతో క్రీడా రంగం నిర్లక్ష్యానికి గురవుతోంది. ప్రభుత్వం , ప్రజా ప్రతినిధులు స్పందించి నగర ప్రజలకు ఉపయోగపడే ఎసి స్టేడియానికి పూర్వ వైభవం తీసుకురావాలని కోరుతున్నారు.

కార్పొరేషన్ రెవెన్యూ సిబ్బందికి సూచనలు

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్ సర్వీస్ రిక్వెస్ట్ లను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని, అదేవిధంగా ఐ.జి.ఆర్.ఎస్ అప్లికేషన్లను బియాండ్ ఎస్.ఎల్.ఎ లోపు వెరిఫై చేసి పంపించాలని కమిషనర్ నందన్ రెవెన్యూ సిబ్బందికి సూచించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాన్ కంట్రోల్ విభాగంలో రెవెన్యూ అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సచివాలయ పరిధిలో నూతనంగా నిర్మించిన భవనాలు అదనపు అంతస్తుల నిర్మాణాలను ఖాళీ స్థలాలను గుర్తించి టాక్స్ పరిధిలోకి తీసుకురావాలని ఆదేశించారు.డబుల్ ఎంట్రీ, నాట్ ట్రేస్డ్, రోడ్డు వైడనింగ్ కు సంబంధించిన అసెస్మెంట్ల లిస్టులను వెంటనే కార్యాలయానికి అందజేయవలసిందిగా ఆదేశించారు. లోక్ అదాలత్ నోటీసులు జారీ చేసిన వినియోగదారులందరూ శనివారం నేషనల్ లోక్ అదాలత్ కు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, కోర్టు ప్రాంగణంలో ప్రత్యేక చెల్లింపు కౌంటర్లను ఏర్పాటు చేయవలసిందిగా రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. నిర్దేశించిన టార్గెట్లను ప్రతి ఒక్క రెవెన్యూ విభాగం అధికారి, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు వసూలు చేయాలని ఆదేశించారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో 15 షాపుల యజమానులు బాడుగలు చెల్లించని కారణంగా దుకాణాలను సీజ్ చేసిన వారి వద్ద నుంచి 58 లక్షల రూపాయల బాడుగలు వసూలు చేసిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ సీవీఎస్ కిరణ్ తో పాటు పలువురు ఆర్.ఐ లను ఈ సందర్భంగా అభినందించారు. అందరు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పూర్తిస్థాయిలో పనిచేయాలని, నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని కమీషనర్ ఆకాంక్షించారు. సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు శ్రీనివాసులు, సమద్, మేనేజర్ రాజేశ్వరి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



కమిషనర్, నందన్

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ సరికాదు

తోటపల్లిగూడూరు :మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బిఎస్‌పి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు అ పార్టీ రా ష్ట్ర ఉపాధ్యక్షులు జానకి ప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన తోట పల్లిగూడూరు మండలంలో పర్య టించారు. ఈ సందర్భంగా జానకి ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరణ చేసేందుకు మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. మెడికల్ కాలేజీలను ప్రవేటు వ్యక్తులకు, కార్పొరేట్ శక్తులకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని దుయ్యబట్టారు. విద్యవైద్య రంగాలను ప్రభుత్వ రంగంలోని ఉంచి బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వం తక్షణమే ఉపసంహరిం చుకోవాలన్నారు. బిఎస్‌పి నాయకులు ఉన్నారు.

27న ఫొటోగ్రఫీ పోటీలు

ప్రజాశక్తి-నెల్లూరు :ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం 2025 సందర్భాన్ని పురస్కరించుకోని జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఫోటోగ్రఫీ పోటీలు, రీల్స్, వీడియోల పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా పర్యాటక అధికారి ఉషశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పర్యాటక ప్రదేశాలు, సాంస్కృతిక వారసత్వ కోటలు, జలపాతాలు, ఈకో-టూరిజం, స్థానిక వంటకాలు వంటి అంశాలను ప్రోత్సహిస్తూ విద్యార్థులు, ఫోటోగ్రాఫర్లు, సజనాత్మక ప్రతిభ కలిగిన వారు ఈ పోటీలలో పాల్గొనాలని కోరారు. ఫోటోలు హై రిజల్యూషన్ కలిగి జిల్లాలో తీసినవే అయి ఉండాలన్నారు. జెపిజి ఫార్మాట్ లో అందించాలన్నారు. రీల్స్ అండ్ వీడియోల పోటీలలో పాల్గొనేవారు తమ రీల్స్ ను 30-90 సెకన్లు (ఇన్‌స్టా గ్రాం), వీడియో వ్యవధి గరిష్టంగా 3 నిమిషాలు ఉండేలా రూపొందించాలని సూచించారు. ఈ పోటీల విజేతలకు ప్రథమ బహుమతి రూ.5,000, ద్వితీయ బహుమతి రూ.3,000, తతీయ బహుమతి రూ.2,000 తోపాటు మెమెంటోలు, సర్టిఫికెట్లు ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ఆధ్వర్యంలో అందజేయనట్లు ఆమె చెప్పారు. వివరాలకు 9493668022/ 7780749802 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

అన్నదాతల వినూత్న నిరసన

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరుఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని పంటలు పండిస్తున్న అన్నదాతల ఆవేదన, ఆక్రందనలు కూటమి ప్రభుత్వానికి అంత మంచిది కాదని, తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతోపాటు ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, రైతులు పండించిన పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ 'హలో రైతన్నా.. చలో కలెక్టరేట్' అన్న పేరుతో నిరసన చేపట్టారు. నగరంలో 30 పోలీసు యాక్టు అమలు అవుతున్న కారణంగా రైతులు తమ నిరసన కార్యక్రమాన్ని సిపిఎం జిల్లా కార్యాలయం నుంచి పూల దంపతుల విగ్రహం సెంటర్ మీదుగా ఆత్మకూరు బస్టాండ్ వరకు రైతులు ధాన్యం, యూరియా బస్తాలను, నెత్తిపై పెట్టుకోని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ వరి పంట చేతికొచ్చిన అనంతరం ధాన్యం కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇప్పటి వరకు ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధరను తక్కువగా ప్రకటించి (రూ. 20 వేల చిల్లర) నప్పటికీ ఆ ధరకు కూడా ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు. రైతులు కేవలం రూ.14 వేలకే ధాన్యం అమ్ముకొనే పరిస్థితి దుస్థితి నెలకొందన్నారు. రైతులు ఎంతో కష్టపడి పంట సాగుబడి పండించిన ధాన్యాన్ని రూ. 6 వేల నుంచి 8 వేల నష్టానికి ధాన్యం అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అన్నదాతల పట్ల కూటమి ప్రభుత్వం మొండివైఖరి అవలంభించడం సరికాదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు జాయింట్ కలెక్టర్‌ను అడిగిన సమయంలో పండించిన ధాన్యాన్ని మిల్లర్లకు అమ్ముకోవాలని చెప్పడం హాస్యాస్పందంగా ఉందన్నారు. మిల్లర్లకు లాభం చేకూరే విధంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయడం ఏమిటని ప్రశ్నించారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్ మాట్లాడుతూ జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఐఎబి సమావేశం నిర్వహించి రైతులు, ఎటువంటి భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, 3లక్షలా 64 వేల ఎకరాలల్లో పంట సాగుబడికి నీరు అందజేస్తామని చెప్పారన్నారు. వరి సాగుబడికి ప్రోత్సహించారన్నారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ రావడం వల్ల కౌలు రైతులు,రైతులు ఒప్పందాలు చేసుకోని వరి పంట సాగు చేశారన్నారు. పంటలకు అవసరమైన మేరకు యూరి యాను అందిం చలేకపోయారన్నారు. పంట దిగిబడి సమయంలో యూరియా చల్లకపోతే రైతులు ఆశించిన మేరకు పంట దిగుబడి రాదని అధిక మొత్తంలో నగదు చెల్లించి యూరియా కొనుగోలు చేశారన్నారు. ఇంత కష్టపడి పంట సాగు చేసినా ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు. మిల్లర్లకు ధాన్యం అమ్ముకోవాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతుల సమస్యల పట్ల సానుకూలమైన స్పందన చూపించకపోతే రైతులు సరైన గుణపాఠం చెప్పితీరుతారన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య మాట్లాడుతూ రైతులు పుట్టి ధాన్యం అమ్ముకొనే సమయంలో రూ.5 వేల వరకు నష్టపోతున్నారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు,షేక్. రెహనాబేగం, సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, కౌలు రైతు సంఘం జిలా అధ్యక్షులు ముత్యాల గుర్నాదం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీరాములు , నాయకులు అల్లాడి గోపాల్, ఎం.సుధాకర్, పలువురు రైతు సంఘం, కౌలు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.



ధాన్యం బస్తాలతో నిరసన తెలుపుతున్న రైతులు, నాయకులు

హెచ్ఐవి నివారణపై విస్తృత అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు :

ప్రజలలో హెచ్ఐవి నివారణకు విస్తృత అవగాహన కల్పించేందుకు 5 కె మారథాన్ రెడ్ రిబ్బన్ రన్ కార్యక్రమం నిర్వహిం చామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సుజాత పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక ఎసి సుబ్బారెడ్డి స్టేడియం నుంచి వేదయపాలెం వద్ద ఉన్న శ్రీనివాసులు రెడ్డి విగ్రహం వరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ,వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఐదు కిలోమీటర్ల రెడ్ రిబ్బన్ మారథాన్ రన్‌ను నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టరు వి.సుజాత జెండా ఊపి ఈ 5 కె మారధాన్ రన్ ప్రారంభించారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలు మేరకు 5 కిలోమీటర్ల మారథాన్ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈర్యాలీలో ల పురుషులు, మహిళలు ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.10 వేలు, రెండో బహుమతిగా రూ. 7 వేలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ ఖాదర్ వలీ, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి యతిరాజ్ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

వైసిపి ఆధ్వర్యంలో 'అన్నదాత పోరు'

రైతులకు యూరియా అందజేయాలని డిమాండ్

ప్రజాశక్తి -నెల్లూరు

రైతు కంట కన్నీరు మంచిది కాదని.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా వైసిపి ముందుండి పోరాటం చేస్తుందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వైసిపి ఆధ్వర్యంలో రైతులకు సరిపడా యూరియా అందజేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ 'అన్నదాత పోరు' కార్యక్రమం నిర్వహించారు. తొలుత అన్నదాతకు మద్దతుగా వైసిపి ఆధ్వర్యంలో విఆర్‌సి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ వరకు రైతులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి , నగర వైసిపి ఇన్‌ఛార్జి ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆనం విజయకుమార్ రెడ్డి , వైసిపి మహిళా విభాగం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత నేతృత్వం వహించారు. కలెక్టరేట్ వద్ద వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పట్ల దుర్మార్గపు విధానాలను అవలంభిస్తుందన్నారు. ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కలిసి..ూరియా సంపూర్ణంగా అందించాలని, యూరియా బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు.వైసిపి నాయకులు కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.



వైసిపి శ్రేణులు నిరసన ర్యాలీ

విరామం లేకుండా గ్రావెల్ తరలింపు

దుకాణాల్లో దుమ్ము.. గుడ్లూరులో జనం అవస్థలు

ప్రజాశక్తి -గుడ్లూరు

గుడ్లూరు రైతులకి వెన్నెముకగా ఉన్న పెద్ద చెరువులో మట్టిని తరలించేందుకు నాలుగు జెసిబి యంత్రాల ద్వారా గ్రావెల్ తరలిస్తున్నారు. సుమారు 50 ట్రాక్టర్ల ద్వారా గుడ్లూరు మెయిన్ బజార్లో గుండా మట్టిని గత వారం రోజులుగా తరలిస్తున్నారు. దీంతో మెయిన్ బజార్ లో ఉన్న వస్త్ర దుకాణాలు ఇతర షాపుల్లో దుమ్ము. ధూళి అల్లుకుని నిండిపోవడంతో వ్యాపారులు అవస్థలు పడుతున్నారు మెయిన్ బజార్లో ఉన్న షాపుల దగ్గర కొనుగోలు చేయడానికి వచ్చిన వినియోగదారులు సైతం కళ్లలో దుమ్ము పడకుండా టవల్స్ కప్పుకొని తిరుగుతున్నారు మరోవైపు దూలాల చెరువు నుంచి సినిమా హాలు మీదగా బస్టాండ్ సెంటర్ మీదుగా గ్రావెల్ తరలించే ట్రాక్టర్లు విరామం లేకుండా తిరుగుతూ ఉండడంతో ప్రభుత్వ కార్యాలయాలు సైతం దుమ్ము ధూళితో నిండిపోతున్నాయి ప్రయివేటు వెంచర్ల కి దగ్గరగా ఉన్న రహదారులు గుండా తరలించకుండా నేరుగా మెయిన్ బజారు గుడ్లూరు కందుకూరు రహదారులు గుండా గ్రావెల్ తరలిస్తుండటంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. విరామం లేకుండా గ్రావెల్ తరలిస్తుండటంపై గుడ్లూరు వాసులు పెదవి విరుస్తున్నారు.




ట్రాక్టర్ల ద్వారా గ్రావెల్ తరలిస్తున్న దృశ్యం

కెకెగుంట పంచాయతీలో అవినీతి

ప్రజాశక్తి-దగదర్తి : మండల పరిధిలోని కొత్తపల్లి కౌరగుంట పంచాయతీలో అవినీతి జరిగిందని మండల పరిషత్ అధికారి గ్రామానికి చెందిన అంబటి రమేష్ మంగళవారం ఫిర్యాదు చేశాడు. శానిటైజేషన్ చేయకుండానే చేసినట్లు చూపించి బిల్లు చేసుకున్నారని ఆరోపించారు. మోటార్ల మరమ్మతుల పేరుతో మరమ్మతు చేయకపోయినా చేసినట్లు చూపించి ఎం బుక్ ద్వారా నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. నిధులు దారి మళ్లింపు పై సమగ్ర విచారణ జరిపి అవినీతి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు.

ఎంఎల్ఎ సురేష్‌కు కృతజ్ఞతలు



ప్రజాశక్తి-ఉదయగిరి : చిన్నారులకు రూ.18 లక్షలు మంజూరు చేయించిన ఎంఎల్ఎ కాకర్ల సురేష్ కు విషయం తెలుసుకొని చెల్లించి చిన్నారులకు సీఎం సహాయ నిధి మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్పీ మాజీ వైర్మన్ పి.చెంచలబాబు యాదవ్, మండల టిడిపి కన్వీనర్ సిహెచ్ బయన్న, దుత్తలూరు మాజీ కన్వీనర్ రవీంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని అప్పసముద్రం గ్రామంలో వినాయక చవితి మూడవరోజు నిమజ్జనం సందర్భంగా జరిగిన బాణసంచా పేలి 9మంది చిన్నారులకు గాయాలు కాగా ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా చిన్నారులకు ఒక్కొక్కరికి రూ.2లక్షల చొప్పున ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లిన శాసనసభ్యులు కాకర్ల సురేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి అలాగే సిఎం సహాయనిధి నుండి రూ.18 లక్షలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బాధిత కుటుంబాలు మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

నష్ట పరిహారం అందించాలని వినతి



ప్రజాశక్తి-దగదర్తి : మండల పరిధిలోని దామవరం గ్రామాలలో ఏర్పడుతున్న గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం కోసం సేకరించిన భూములకు నష్ట పరిహారం అందించాలని తహశీల్దార్ పి.కృష్ణకు మంగళవారం దామవరం గ్రామస్తులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతుల మాట్లాడుతూ దామవరంలోని సర్వేనంబర్ 238 నుంచి257 వరకు సుమారు 120 ఎకరాల భూమిని విమానాశ్రయం కోసం తీసుకున్నారన్నారు తెలిపారు. ఈ భూమిని ఎస్సీలు బీసీలు ఎస్టీలు సాగు చేసుకుంటున్నారని వారు తెలిపారు. ఇటీవల విమానాశ్రయం ఏర్పాటు కోసం సేకరించిన భూమికి వీలైనంత తొందరగా నష్టపరిహారం అందించాలని వారు కోరుతున్నారు.

కౌన్సిల్ అత్యవసర సమావేశం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో కౌన్సిల్ అత్యవసర సమావేశం మంగళవారం నిర్వహించారు. చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో మూడు అంశాలను కౌన్సిల్స్ ఏకగ్రీవంగా ఆమోదించారు. ముంబయి రోడ్డుకు ఇరువైపులా 3.5 కిలోమీటర్ల మేర సైడ్ డ్రెయిన్స్‌పై ఆక్రమణలు తొలగించడం, పూడికలు తీయడం రూ.10లక్షలు సాధారణ నిధుల నుంచి ఖర్చు చేయడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అనంతరం కమిషనర్ బాలకృష్ణ మాట్లాడుతూ ప్రజలకు, ప్రయాణికులకు, పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలంటే ఆక్రమణలు తొలగించకుండా తప్పదన్నారు. వైస్ చైర్మన్లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్ ఖాన్, కౌన్సిలర్లు రాచూరి సత్యనారాయణ, బిట్రగుంట్ల ప్రమీలమ్మ, కాటంరెడ్డి లలితమ్మ, చీర్ల ప్రసాద్, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎరువుల వాడకంపై అవగాహన

ప్రజాశక్తి-దగదర్తి : మండల పరిధిలోని దుండిగం, ధర్మవరం గ్రామంలో మంగళవారం మండల్ అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో అధిక మోతాదులో యూరియా వాడకం అనర్థాలు అనే కార్యక్రమం రైతు సేవా కేంద్రంలో నిర్వహించారున. అగ్రికల్చర్ ఆఫీసర్ మాట్లాడుతూ అధిక మోతాదులో యూరియా, డిఎపిలు వాడటం వల్ల భూమికి నష్టం జరుగుతుందన్నారు. అనంతరం మోడల్ మండల్ టీం లీడర్ హరిచందన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ప్రకృతి వ్యవసాయం సిబ్బ, విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండలంలోని గాదెలదిన్నె పంచాయతీ పరిధిలో అధిక మొత్తంలో యూరియా వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాన్ని ఎంఎఒ సిహెచ్ఎస్ లక్ష్మీ నిర్వహించారు. కార్యక్రమంలో రైతులకు పిఎండిఎస్ కిట్స్ పంపిణీ చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. విఎఎ వర్షితా రాజ్, ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది భువనాజ్, డిఆర్‌డిఎ సిబ్బంది, స్థానిక రైతు శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : సబ్ డివిజన్ పరిధిలోని రైతులు యూరియా వాడకం తగ్గించి అధిక దిగుబడులు సాధించ వచ్చని జిల్లా వ్యవసాయ అధికారిణి సత్యవాణి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో 5 మండలాల వ్యవసాయ సిబ్బందితో ఆమె సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి నర్సోజి, ఏడిఏ చెన్నారెడ్డి, మండల వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు జాబ్‌మేళా

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని డాక్టర్ బిఎస్ఆర్ ఐటిఐలో బుధవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.ప్రకాష్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు జాబ్‌మేళా జరుగుతుందని, అనంతరం ఎంపికైన వారి జాబితాను తెలియజేస్తారన్నారు. ఈ జాబ్‌లో ప్రముఖ ఎంఎన్‌సి కంపెనీలు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐటిఐ, డిప్లమో, బిటెక్ విద్యార్థులతో పాటు 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పాస్ అయిన వారు కూడా అర్హులు అని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సామిత్వ సర్వేపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి : సామిత్వ సర్వేపై డిప్యూటీ ఎంపిడిఒ షేక్ కరిముల్లా సమక్షంలో మండల సర్వే రమేష్ పంచాయతీ కార్యదర్శులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపిడిఒ కరీముల్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన సామిత్వను ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ప్రతి పంచాయతీలోని గ్రామాల వారీగా ఇంటి యజమానికి హక్కు కల్పించేలా ఈ సర్వేను ప్రతిష్టాత్మకంగా చేసేందుకు ప్రతిఒక్కరూ సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మాతా శిశుమరణాలు నివారించాలి

ప్రజాశక్తి-కావలి : 'ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకంలో భాగంగా డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ సర్వాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో మంగళవారం గర్భిణులకు, బాలింతలకు వైద్య శిబిరం నిర్వహించారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్, విశ్వోదయ వారు కాల్షియం ఐరన్ పోలిక్ సిరప్‌లు పంపిణీ చేశారు. ప్రాథమిక అరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ పి.ప్రతిమ, డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్డ మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త ముడిగండ్ల మాలకొండారెడ్డి, ఎం.పి.హెచ్.ఎస్. శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

డిసిసిబి చైర్మన్‌కు సన్మానం



ప్రజాశక్తి-మర్రిపాడు : జిల్లా డిసిసిబి చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డిని భీమవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఎర్రమళ్ళ చిన్నా రెడ్డి, బూదవాడ సొసైటీ సంఘం అధ్యక్షులు వనిపెంట సుబ్బారెడ్డి మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సత్కరించారు. వారు డిసిసిబి చైర్మన్ కు పలు సమస్యలను వివరించారు. వారివెంట టిడిపి మండలాధ్యక్షులు గంగాధర్ యాదవ్, బిజెపి మండల కన్వీనర్ మురళి రెడ్డి, ఒంగోలు శ్రీనివాసులు రెడ్డి, నారాయణ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, రసూల్, తల్లపనేని శ్రీనివాసులు నాయుడు ఉన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

ప్రజాశక్తి-జలదంకి : పాఠశాలల్లో వెనుకబడిన సి మరియు డి గ్రేడ్ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని డైట్ లెక్చరర్ ఎం పద్మజ సూచించారు. మంగళవారం ఆమె మండల కేంద్రమైన జలదంకి మోడల్ ప్రైమరీ స్కూల్ (మెయిన్) ను పరిశీలించారు. పాఠశాలల అకడమిక్ మానిటరింగ్ విషయమై ఆమె పాఠశాలను తనిఖీ చేసేందుకు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. ఇమానుయేలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా యువకుడు మృతి

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండలంలోని పడుగుపాడు నుంచి జమ్మిపాలెం వెళ్ళే అండర్ బ్రిడ్జి క్రింద కాలువలో నీటిపై తేలియాడుతూ గుర్తుతెలియని యువకుడు మృతదేహాన్ని స్థానికులు మంగళవారం గుర్తించారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికి తీయించారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడు శరీరంపై గాయాలు ఉండడంతో అనుమానాస్పద మృతి అని స్థానికులు తెలిపారు.

రైతన్నలకు గిట్టుబాటు ధర కల్పించండి..



ఆత్మకూరులో..



కావలిలో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏ పంటలు పండిస్తున్న రైతన్నలకు కూడా గిట్టుబాటు ధర కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని, ఏడాది పాలనలో ప్రభుత్వ ప్రజల తరఫున ప్రశ్నిస్తుంటే వారిని అదుపుకోవడం, కేసులు పెట్టడంతోనే సరిపోయిందని, ఇలాగే పాలన కొనసాగిస్తే నేపాల్ తరహాలో ప్రజలే కూటమి ప్రభుత్వాన్ని దింపేస్తారని ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. వైసిపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గంలో రైతు నాయకులు, ప్రజలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలిసి అన్నదాత పోరు కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత మున్సిపల్ బస్టాండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులతో కలిసి రైతులకు న్యాయం చేయాలని ఆర్‌డిఒ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఆర్‌డిఒ పావనికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు ఏ సహకారం అందిస్తుందో అర్థం కావడం లేదని, కేంద్రం నుంచి వచ్చిన యూరియా ప్రస్తుతం రైతులకు ఎందుకు అందుబాటులో లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో 40శాతం మంది ప్రజలు వైసిపికి నమ్మి ఓట్లు వేశారని, కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు ప్రజల తరఫున ఇలాంటి పోరాటాలు సాగిస్తూనే ఉంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, రాష్ట్ర మున్సిపల్ విభాగ కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, మండల కన్వీనర్ పులిమి రమేష్ రెడ్డి, జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, ఎస్‌సిసెల్ నాయకులు కొండా వెంకటేశ్వర్లు, బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, చెరుకూరు కామాక్షయ్య నాయుడు, న్యాయవాది నంద ఓబులేసు, తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలో మంగళవారం జరిగిన "అన్నదాత పోరు" కార్యక్రమం వందలాది మంది వైసిపి కార్యకర్తల మధ్య, నాయకుల మధ్య రైతులతో మంగళవారం నిరసన కార్యక్రమం జరిగింది. అడుగడుగునా పోలీసు పహారా మధ్య జరిగిన ఈ అన్నదాత పోరు కార్యక్రమాన్ని విఫలం చేయడానికి పోలీస్ యంత్రాంగం ఎన్నో కుయుక్తులు, కుతంత్రాలు, చట్టాన్ని అడ్డుపెట్టుకొని ఆపాలని చూసింది. ఆర్.ఎస్.ఆర్. కళ్యాణ మండపం వద్ద గుమి కూడిన వైసిపి నాయకులను రైతులను కావలి వన్ టౌన్, టూ టౌన్, రూరల్, పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, సిఐలు, డిఎస్పి శ్రీధర్ ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. బాధాతప్త హృదయంతో నలిగిపోతున్న రైతులు తీవ్రమైన వ్యతిరేకతను వ్యక్తం చేస్తూ జగన్మోహన్ రెడ్డి జిందాబాద్ అనే నినాదాలతో రెట్టించిన ఉత్సాహంతో వారు భారీ ర్యాలీగా ఆర్‌డిఒ కార్యాలయానికి చేరుకున్నారు. ఆర్‌డిఒ కార్యాలయానికి రైతులు, వైసిపి నాయకులు కార్యకర్తలు రాకుండా రహదారికి అడ్డుగా మోటార్ సైకిళ్ళు, ఆటోలు, పోలీసు వారు అడ్డుపెట్టి ఆర్‌డిఒ కార్యాలయ రహదారి గేటును మూసివేసి భారీ తాళ్లను కట్టి ప్రజలను ఇబ్బందిపెట్టారు. అయినప్పటికీ ప్రజలు వాటిని లెక్క చేయకుండా ఆర్‌డిఒ కార్యాలయం చేరుకున్నారు. అక్కడ నుండి కేవలం 15 మంది మాత్రమే ఆర్‌డిఒను కలిసేందుకు ఎస్‌పి అనుమతులు ఇచ్చినారని దానికి అనుగుణంగా 15మందిని మాత్రమే ఆర్‌డిఒ కార్యాలయంలోకి అనుమతించారు. కార్యాలయంలోకి ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, కావలి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డితో పాటు పలువురు నాయకులను కలిసేందుకు అవకాశం ఇచ్చారు. అనంతరం వారు ఆర్‌డిఒకు వినతి పత్రం అందజేశారు. కావలి వైసిపి నాయకులు, జిల్లా ఎస్‌సిసెల్ అధ్యక్షులు పందిటి కామరాజు, తదితర నాయకులు మాట్లాడారు.



మాట్లాడుతున్న కూటమి నాయకులు

'అన్నదాత పోరు'పై కూటమి అభ్యంతరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : వైసిపి పార్టీ నిర్వహించిన అన్నదాత పోరు కార్యక్రమంపై తెలుగుదేశం పార్టీ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రైతులకు చేసిన మేలును వైసిపి ఓర్వలేక అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహించిందని పలువురు టిడిపి నాయకులు అన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల వద్ద ధాన్యాన్ని సేకరించి 24 గంటలలోపు వాళ్ల ఖాతాలో డబ్బులు జమ చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని వారు గుర్తు చేసుకోవాలన్నారు. ఎక్కడ యూరియా కొరత లేదని యూరియాను ఎవరు బ్లాక్ మార్కెట్లో విక్రయించడం లేదని, రైతులకు కావాల్సిన దానికంటే ఎక్కువ యూరియా అందుబాటులో ఉందని, దానిపై తప్పుడు ఆరోపణలు చేయడం వైసిపికి మంచి పద్ధతి కాదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే నుండి అన్నదాత సుఖీభవ నగదును నేరుగా రైతు బ్యాంక్ అకౌంట్లో వేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలల్లో ప్రతిపంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, టిడిపి సీనియర్ కేత విజయభాస్కర్ రెడ్డి, టిడిపి రూరల్ మండల అధ్యక్షులు సుంకర పెంచలయ్య చౌదరి, మహిళా కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, కొప్పోల్ల సూరా భాస్కర్‌రెడ్డి, పదమేకల పెంచలయ్య, గండ్ల వేణు, శివ కోటారెడ్డి, సింగిల్ విండో సొసైటీ ఛైర్మన్ పరిటాల సత్య నారాయణ, పి.వెంకటేశ్వర్లునాయుడు, మద్దినేని నారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యకాసం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి

వ్యవసాయ కార్మికుల కోసం పోరాటం

ప్రజాశక్తి-జలదంకి

వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం, ఉపాధి హామీ అమలు కోసం సంఘటితంగా పోరాడాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అన్నారు. జలదంకిలోని సిఐటియు భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం అభివృద్ధి మండల ఆరో మహాసభ నిర్వహించారు. కార్యక్రమానికి ఏస్వే ఖాజావలీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఆంథోనీ బాబు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం, ఉపాధి హామీ అమలు కోసం సంఘటితంగా పోరాడాలని, అప్పుడు మాత్రమే జీవన పరిస్థితి మెరుగు పడుతుందని తెలియజేశారు. వ్యకాసం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు భూమి కోసం ఉపాధి కోసం అధిక ధరలు తగ్గాలని మద్యం నియంత్రించాలని రేషన్‌షాపుల్లో 14రకాల వస్తువులు ఇవ్వాలని కుల వివక్షత నివారించాలని తదితర సమస్యల్లో పరిష్కారం కోసం దళితులు అట్టడుగు వర్గాలు బీసీలు అందరూ ఐక్యమై ఆందోళనలోకి రావాలన్నారు. అప్పుడు మాత్రమే పాలకవర్గాలు కొన్ని సంక్షేమ కార్యక్రమాలు చేస్తారని ఆయన తెలియజేశారు. తదుపరి రైతుసంఘం జిల్లా నాయకులు గడ్డం మాల్యాద్రి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ కార్మికులు ఐక్యమై పోరాడి గ్రామ సేవలో అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. వ్యవసాయం దెబ్బతిన్న ఈ రోజుల్లో వ్యవసాయ కూలీల బతుకు తెరువు కూడా మరింత ఇబ్బందిగా తయారవుతుందని అందుకనే వ్యవసాయాన్ని నిలబెట్టుకునే దానికి రైతులు వ్యవసాయ కార్మికులు ఐక్యమై పోరాడాలని పిలుపునిచ్చారు. అదానీ, అంబానీలకు పొలాలను అప్పజెప్పే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ విధానాలతో వ్యతిరేకంగా పోరాటమే సరైనదని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. బత్తల నరసింహ అధ్యక్షులుగా, ఆంథోనీ బాబు కార్యదర్శులుగా మరో ఏడుగురు తోటి నూతన కమిటీని ఎన్నుకున్నారు.

విద్యార్థులు క్రీడల్లో ఆసక్తి కనబరచాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి-ముత్తుకూరు : యువతీ, యువకులకు క్రీడలపై ఆసక్తి ఉండాలని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎంఎల్ఎ ముత్తుకూరుకు విచ్చేశారు. ఈ సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేయబడిన ఆర్‌వైఎస్ ముత్తుకూరు ప్రిమియర్ లీగ్ సిజన్-6 పోటీలను ఎంఎల్ఎ ప్రారంభించారు. నిర్వాహకులు ఆర్‌వైఎస్ అండ్ గిరి, శ్రీను లెవన్స్ ఎంఎల్ఎకు ఘనంగా స్వాగతం పలికారు. మండల టిడిపి అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ తోపాటు పార్టీ సీనియర్ నాయకులు ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. అక్కయ్యగారి ప్రసాద్, జి ప్రసాద్ జ్ఞాపకార్థంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఎల్ఎ సోమిరెడ్డి మాట్లాడారు. శాంతియుత వాతావరణంలో క్రీడలు జరగాలని ఆకాంక్షించారు. తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మైనింగ్ ప్రాంతంలో పరిశీలన



మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండల కేంద్రమైన వరికుంటపాడు, భాస్కరాపురం రెవెన్యూ 233,1 ప్రాంతంలో జరగబోయే మైనింగ్‌ను నిలుపుదల చేయాలని కోరుతూ వరికుంటపాడు, జంగంరెడ్డిపల్లి గ్రామస్తులు ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సదరు విషయం గురించి రెస్పాండెంట్‌గా వున్న ఏపి ఎన్విరాన్‌మెంటల్ పొల్యూషన్స్ కంట్రోల్ బోర్డు నెల్లూరు శాఖ వారికి నోటీసులు ఇచ్చారు. నోటీసుకి తిరిగి జవాబు ఇవ్వడం కోసం ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మంగళవారం ఆయా ప్రదేశాలకు చేరుకొని వివాదస్పద మైనింగ్ ప్రాంతంను పరిశీలించగా మైనింగ్ ప్రాంతం నుండి జంగంరెడ్డి పల్లి గ్రామానికి 130 మీటర్లు దూరం మాత్రమే ఉండడం చూసి సదరు అధికారులు మైనింగ్ లీజు కంపెనీ దారులు ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. మైనింగ్ లీజు దారులు నివాసప్రాంతంకు ఇంత దగ్గరగ ఉందని తెలిస్తే అసలు తాము ఈ ప్రాంతానికి వచ్చే వారమే కాదని తెలిపారు. మైనింగ్ అధికారి ఈ రిపోర్ట్‌ను హై కోర్టుకు సబ్మిట్ చేస్తామని తెలియజేశారు. జంగంరెడ్డి పల్లి, వరికుంటపాడు గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురై ఒక దశలో ఇక్కడ మైనింగ్ జరిగితే ఇక తమ ప్రాణాలు వదిలేస్తామని అధికారులకు, మైనింగ్ లీజు దారులకు తమ నిరసన ద్వారా తెలియజేశామని గ్రామస్తులు పేర్కొన్నారు.

సూపర్‌సిక్స్ సభకు బస్సులు

- అవస్థలు పడుతున్న విద్యార్థులు



ఆటోలో వెళుతున్న విద్యార్థినులు

ప్రజాశక్తి-కావలి

కావలి డిపో బస్సులు అనంతపురం సూపర్ సిక్స్ బహిరంగ సభకు బస్సులను తరలించడంతో మంగళవారం కావలి నుండి ఒట్టూరు మోడల్ స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. విద్యార్థులు ఆటోల్లో వెళ్లడానికి డబ్బులు లేక, ఎక్కువ మంది విద్యార్థులు ఇంటికి తిరిగి వెళ్లారు. కావలి నుండి ఒట్టూరు మోడల్ స్కూల్ కు సుమారు 200పైగా విద్యార్థులు,పాతిక మందికిపైగా ఉపాధ్యాయులు, నిత్యం ప్రయాణం చేస్తుంటారు. బస్సులు లేకపోవడంతో కొంతమంది ఆటోలకు కొద్దిమంది మోటర్ బైక్‌ల మీద స్కూలుకు వెళ్లారు. ఎక్కువ మంది విద్యార్థులు ఇండ్లకు తిరిగి వెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ వైఖరిపై ఆర్‌టిసి అధికారుల నిర్లక్ష్యంపై తీవ్రనిరసన తెలియజేశారు. సుమారు మూడు రోజుల పాటు బస్సులు రావని, తమ పిల్లలు స్కూల్‌కు వెళ్లడానికి ఆటోలకు డబ్బులు భరించలేమని ఆవేదన వ్యక్తం చేశారు. బస్సు పాసులు తీసుకొని కూడా స్కూలుకు వెళ్లడానికి ఆటోలకు ఎందుకు డబ్బులు చెల్లించాలని ప్రశ్నించారు. కనీసం స్కూల్ ఉండే రూట్‌ల బస్సులను అయినా అనంతపురం తరలించకుండా ఉండాల్సిందన్నారు. కనీసం ముందస్తు సమాచారం కూడా లేకుండా ఆర్‌టిసి అధికారులు బస్సులను ఆపివేస్తే, తమ విద్యార్థులు ఎలా స్కూల్‌కు వెళ్ళాలని ప్రశ్నించారు. ప్రభుత్వం, ఆర్‌టిసి అధికారులు విద్యార్థులపై ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరిని తప్పు బట్టారు. బస్సు లేకపోవడం వల్ల ఆటోలో వెళ్లాలంటే అంత సురక్షితం కాదని పైగా విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు. విద్యాసంస్థలు ఉండే రూట్లలో బస్సులు రద్దు చేయడం బాధ్యత రాహిత్య మన్నారు. విద్యార్థులపై కనీస బాధ్యత లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. రేపటి నుండైనా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయాలన్నారు. అలాగే కావలి నుండి రుద్రకోట పాలిటెక్నిక్ కాలేజీ, కావలి నుండి వీరేపల్లి మోడల్ స్కూల్ కెళ్లి విద్యార్థులు కూడా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అలాగే కావలికి రూరల్ ప్రాంతాల నుంచి కాలేజీలకి వచ్చే విద్యార్థులు కూడా ఇబ్బందులు పడ్డారు. ఇకనైనా ఇటువంటి సభలకు బస్సులను తరలించే సమయంలో విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభు త్వం ఆర్‌టిసి అధికారులు వ్యవహరించాలని తల్లిదండ్రులు కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఖాదర్ బాషా, కరవది భాస్కర్, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, ఉన్నారు.



'గండికోట'ను సన్మానిస్తున్న దృశ్యం

'గండికోట'కు అభినందనలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

తెలుగు భాషా దినోత్సవం, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కవితల పోటీలలో విజేతగా నిలిచిన గండికోట సుధీర్ కుమార్‌ను బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మంగళవారం అభినందించారు. మచిలీపట్నం సాహితీ మిత్రులు ఆధ్వర్యంలో డాక్టర్ వి.వి.శోభ స్మారక జాతీయస్థాయి కవితల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గండికోటను శాలువాతో సత్కరించి నగదు, జ్ఞాపిక, వారణాసి సూర్యకుమారి రాసిన రెండు పుస్తకాలు అందజేసి అభినందించారు. కవితల పోటీలలో విజేతగా నిలిచిన గండికోటను ఎంఇఒలు ఎం.దిలీప్ కుమార్, రత్నం, ఉపాధ్యాయులు, సాహితీవేత్తలు అభినందించారు.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా నా క్లయింట్స్ **కాలగంధ సునీత, నడిపిల్లి మాధురి** మరియు **కాలగంధ మల్లికార్జున** అను వారలు నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు బిట్-1, సి.ఎ.యస్.నెం.22/2 రు, సంతపేట, సంజీవరాయునివీధిలోని వార్డు నెం.10 రు, పాత డోరు నెం.194 రు, క్రొత్త డోరు నెం.441 రులోని మున్సిపల్ పన్ను రశీదు ప్రకారం డోరు నెం.10/538 రులో పగలగొట్టబడిన ఇంటికి సంబంధించిన 15 అంకణములు ఖాళీ స్థలమును నా క్లయింట్స్ **దాక్యుమెంటు నెం.7473/2025 రు** మరియు **దాక్యుమెంటు నెం.7474/2025 రు** గా కొనుగోలు చేసుకొని రిజిష్టరు చేసుకొని ఉన్నారు. **తే08-09-2025దిన** సదరు ఒరిజినల్ విక్రయ డాక్యుమెంట్లు మరియు ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లును తీసుకొని నవాబుపేట, తడికల బజారులో ఉన్న బ్యాంకు వద్దకు పోవుచున్నప్పుడు మార్గమధ్యములో లింకు డాక్యుమెంట్లు రిజిష్టరు జి.పి. **తే28-07-2006దిన దాక్యుమెంటు నెం.10469/2006రు** మరియు **రిజిష్టర్డు వీలునామా తే23-12-1999 దిన దాక్యుమెంటు నెం.380/1999 రు** మరియు **కుటుంబ పారీఖత్తు పత్రము తే02-01-1965 ది నెం.4/1965 రు** గల ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు మా వద్ద నుండి జారిపడిపోయినవి. మేము చుట్టుప్రక్కలా విచారించగా మాకు దొరకలేదు. సదరు ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికినచో యీ క్రింది చిరునామాలో ఇచ్చి తగిన పారితోషికము పొందగలరు.

కౌంటర్ సంతకం
కాలగంధ మల్లికార్జున

ఇట్లు
చెన్నారెడ్డి రామగోపాల్ రెడ్డి,
బి.కాం., బి.యల్.,
అడ్వకేటు,
బి-7, ఆర్.ఆర్. బిల్డింగ్, జిల్లా కోర్టు ఎదురుగా,
నెల్లూరు, సెల్: **94405 33170**

అర్జున్ రెడ్డిని కలిసి టిడిపి యువత



ప్రజాశక్తి-విడవలూరు : మండల టిడిపి ఇన్‌ఛార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో టిడిపి యువ నాయకులు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తనయులు డాక్టర్ అర్జున్ రెడ్డిని మంగళవారం కలిశారు. రాజకీయాలలో యువత పోషించాల్సిన క్రియాశీలక పాత్రపై వారు చర్చించారు. ప్రజలతో మమేకమై స్థానిక సమస్యల పరిష్కారంతో పాటు టిడిపిని బలోపేతం చేయాలని ఆయన విడవలూరు మండల యువ నాయకులను కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఏపూరు సుధీర్, మండల యువత అధ్యక్షులు శరత్, పార్లపల్లి గ్రామ అధ్యక్షులు ఏసేబు, ప్రధాన కార్యదర్శి వెంకటరమణయ్య, మండల నాయకులు ఆవుల వాసు, తదితరులు పాల్గొన్నారు.

బిట్రగుంటకు పూర్వవైభవం తథ్యం



మాట్లాడుతున్న రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులు

ప్రజాశక్తి-బిట్రగుంట

కరోనా కష్టకాలంలో బిట్రగుంటలో నిలిపివేసిన అండమాన్ ఎక్స్‌ప్రెస్, లక్నో ఎక్స్‌ప్రెస్, తిరుపతి, కాకినాడ ఎక్స్‌ప్రెస్ రైలును సెప్టెంబర్ 10వ తేదీ నుండి బిట్రగుంటలో అధికారికంగా హాల్టింగ్ కల్పించారని, బిట్రగుంటకు పూర్వ వైభవం లభిస్తుందని బిట్రగుంట అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు షేక్ నూరుద్దీన్ పేర్కొన్నారు. రైలు హోల్డింగ్‌కు కృతజ్ఞతగా రైల్వే ఉన్నతాధికారులకు తెలియజేస్తూ బిట్రగుంటలోని బోగోలు బజార్ సెంటర్లో బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులు మధ్య ఆనందోత్సాహాల మధ్య ఒకరికొకరు స్వీట్లు పంచుకుంటూ విజయోత్సవ ర్యాలీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు షేక్ నూరుద్దీన్ మాట్లాడుతూ రైల్వే స్టేషన్లో కరోనా ముందు ఆగే రైళ్లను రైల్వేశాఖ హాల్టింగ్ ఎత్తివేసిన విషయం అందరికీ తెలిసినదే అని, అప్పటినుండి ఇప్పటివరకు నిర్విరామంగా గల్లీ నుండి ఢిల్లీస్థాయి వరకు చిన్నస్థాయి నుండి ఉన్నత స్థాయి అధికారుల వరకు బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ వినతి పత్రాలు సమర్పిస్తూ అలుపెరుగని పోరాటాన్ని చేసిందన్నారు. దాని ఫలితమే ఈరోజు బిట్రగుంట రైల్వే స్టేషన్లో ఆరు రైళ్లకు స్టార్టింగ్ కల్పిస్తూ రైల్వేశాఖ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. రిజర్వేషన్ కౌంటర్‌ను ఎత్తివేసిన సమయంలో కూడా బిట్రగుంట రైల్వే అభ్యర్థి కమిటీ తీవ్రంగా కృషి చేసి మళ్లీ రిజర్వేషన్ కౌంటర్లు సాధించుకున్నారన్నారు. అలాగే నాటి ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఏర్పాటు చేసిన నెల్లూరు - చెన్నై ఫాస్ట్ ప్యాసింజర్‌ను బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆ రైలునూ బిట్రగుంట నుండి నడిచే విధంగా చర్యలు తీసుకుందన్నారు. కార్యక్రమంలో రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులు షేక్ జహీర్, బత్తుల రవిచంద్ర, దాసరి సునీల్, ఇమ్మిడిశెట్టి కోటిలింగం, ఇమ్మిడిశెట్టి శ్రీనివాసులు, షేక్.నవీద్, మునుస్వామి, వేణు, రాజారత్నం, నౌషాద్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటడం అందరి బాధ్యత..



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఏపిఎస్ ఆర్‌టిసి ఎండి సిహెచ్ ద్వారకాతిరుమల అన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని ఆర్‌టిసి డిపోను సందర్శించారు. డిపో మేనేజర్ ఎం.శివ శంకర్ యాదవ్ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం డిపో అసోసియేషన్ నాయకులు ఉద్యోగులు అధికారులు వెంటరాక అందరి సమక్షంలో మొక్కలు నాటారు. డిపోలో ఏర్పాటు చేసిన ఉత్తమ ఉద్యోగులు అభినందన సభలో ఉద్దేశించి మాట్లాడారు. ఆర్‌టిసి ఖాళీ స్థలాలను 0ఎస్-15 పథకము కింద ఉపయోగించుకోవాలని సూచించారు. స్త్రీ శక్తి పథకం విజయవంతం చేసినందుకు డిపో గ్యారేజ్ సిబ్బందిని సూపర్వైజర్‌లను, అధికారులను ప్రశంసించారు. ఉత్తమ ఉద్యోగులను 10మందిని సత్కరించి పత్రాలు అందజేశారు. బహుమతి రూ.500లతో సన్మానించారు. కార్యక్రమంలో ఆర్‌టిసి జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అప్పలరాజు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జోనల్ -3 నెల్లూరు జి.నాగేంద్ర ప్రసాద్, నెల్లూరు డిపో మేనేజర్ షేక్ షమీమ్, తదితరులు ఉన్నారు.

In The Court of the Principal District Judge : Nellore

E.P. No. 81 / 2024

O.S.No. 197 / 2018

Syed Hafeez - D.Hr / Plaintiff

Vs

1. Chintha Chandran
2. Chintha Vijaya Kumari - J.Drs / Defendants

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు జె.డి.ఆర్ల తాలుకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే26-09-2025వ ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల** లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలంపాటలో పాల్గొని పాటపాడుకొనవచ్చును.

SCHEDULE OF PROPERTY

Nellore District Registration Nellore Sub-Registration - SPSR Nellore District - Nellore Municipal Corporation Nellore city, Nellore Bit-1 Magunta Layout adjacent to Mini bypass road - Annamaya Circle- DTP approved layout bearing No. 101/95 Plot No. 853 an extent of 64.64 ankanams or 432.376 sq. meters of site bearing door No. 247-48 having an extent of 4165 sq feet of RCC building in seller an extent of 4165 sq. feet of RCC building in ground floor an extent of 4165 sq. feet of RCC in 1st Floor 4165 of RCC building in 2nd floor and extent of 4165 sq. feet of RCC building in 3rd floor within the following **boundaries:- East:** Mini bypass road, **South :** Mini bypass road, **West:** Site in Plot No. 846, 847 and 848, **North:** Site in plot No. 854.

DHR Value of Rs.3,50,00,000/-
Amin Value of Rs.5,00,00,000/-
Market Value of Rs.6,00,00,000/-

పి. ఉమామహేశ్వర్, బి.కాం., బి.ఎల్.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of the Principal District Judge : Nellore

E.P. No. 70 / 2024

O.S.No. 98 / 2014

Karanam Lakshmi - Decree Holder / Plaintiff

Vs

Kalpam Sujatha - Judgment Debtor / Defendant

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు జె.డి.ఆర్ తాలుకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే26-09-2025వ ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల** లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలంపాటలో పాల్గొని పాటపాడుకొనవచ్చును.

SCHEDULE OF PROPERTY

Item No.1 S.P.S.R Nellore District Registration - Buchireddypalem Sub-Registration - Sangam Mandalam - Jangala Kandrika Village and Panchayath - S.No. 44 extent Ac. 0-85 3/4 cents - Ac. 0-20 1/4 cents - wet land - **bounded with : East :** Land belong to Harikumar, **South:** Flood Canal, **West :** Land belong to Rajamma, **North:** Agricultural canal.

Item No.2 S.No.27/1 - extent Ac.0-63 cents - S.No.27/2 extent Ac.0-64 cents - S.No.29/3 extent Ac.0-31 cents - total extent Ac.1-58 cents - dry land - **bounded with: East :** Agricultural Canal, **South :** Land belongs to Nandi Seshamma and Jangala Kandrika Village, **West:** Land belongs to Nandi Seshamma and Nandi Dorababu, **North :** Agricultural Canal.

Total extent of item 1 and 2 Ac.2-43 cents.

DHR Value of Rs.15,00,000/-
Field Assistant Value
Item No.1 & 2 Rs.26,10,800/-
SRO Value of Rs. 36,04,800/-

ఎన్. సుధీర్ రెడ్డి, బి.కాం., బి.ఎల్.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.